
# నేటి పంచాంగం



1 ఏప్రిల్ 2025 మంగళవారం(భౌమవాసరః) శ్రీ విశ్వావసు నామసంవత్సరంఉత్తరాయణం_ వసంత ఋతువు చైత్రమాసం శుక్లపక్షం సూర్యోదయం ఉ.6:14 సూర్యాస్తమయం సా.6:25 తిథి చవితి రా.2:35+వరకు తరువాత పంచమి నక్షత్రం : భరణి ఉ.11:08వరకుతరువాత కృతిక యోగం : విష్కంభ ఉ.9:49వరకుకరణం : వనిజ సా.4:08 వరకు విష్టి రా.2:35+ వరకు వర్జ్యం : రా.9:58నుండి రా.11:25వరకు దుర్ముహూర్తం:ఉ.8:40 నుండి ఉ.9:29వరకురా.11:08 నుండి రా.11:55 వరకు రాహుకాలం :మ.3:23నుండి సా.4:54వరకు బ్రహ్మ ముహూర్తం : తె.4:38నుండి తె. 5:26వరకు అభిజిత్ ముహూర్తం :ఉ.11:55 నుండి మ.12:44 వరకు

**రోజుకోరెమెడి** ఆదివారం సూర్యోదయ వేళలో తూర్పుముఖంగా కూర్చొని ఆదిత్య హృదయం పారాయణం చేసి, సూర్య భగవానునికి అరటి ఆకులో నానబెట్టిన శనిగలు, బెల్లం నైవేద్యంగా సమర్పిస్తుండడం వల్ల, పదవి, అధికారం, అలాగే వృత్తిలో అభివృద్ధి లభిస్తాయి

**డా. యోగిరాజ్ వైద్య (ఆస్ట్రాలజర్),సెల్ : 7207377736**


www.astramtelugu.com

అస్త్రం

డిజిటల్ తెలుగు దినపత్రిక

నిజామాబాద్ - కామారెడ్డి

మంగళవారం 1 | ఏప్రిల్ | 2025 పేజీలు :3


# ప్రైవేటు ఆసుపత్రుల నిలువు దోపిడీ..?

- నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న హాస్పిటల్స్
- అడ్డగోలుగా ఫీజుల వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలు
- క్లినిక్ల పేరుతో పెద్ద ఆసుపత్రుల నిర్వహణ
- పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనరల్ హాస్పిటల్ ఏర్పాటు






అస్త్రం / నిజామాబాద్ ప్రతినిధి :బోధన్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులలో దోపిడి ఇష్టరాజ్యంగా కొనసాగుతుంది. వైద్యం కోసం వచ్చిన రోగుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అధిక ఫీజులు దండుకుంటున్నారు. జ్వరంతో వచ్చిన రోగులకు పలు రకాల టెస్టులు చేయించి సోమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులు వ్యాపారకేంద్రాలుగా మారి దోపిడి చేస్తున్నారు. కొన్ని ఆసుత్రులకు పర్మిషన్లు, ఫైర్ సేఫ్టీ, వాహనాల పార్కింగ్, బయోమెడికల్ వెస్టేజీ, ఎస్టీపీ(సెట్వేజీ ట్రీట్మెంట్ ప్లాన్ ) పోల్యూషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , తెలంగాణ మెడికల్ సర్టిఫికేట్స్ వంటివి కొన్ని అర్హతలు లేకున్నా ఆసుపత్రులు కొనసాగిస్తున్నారు.కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రికి వచ్చిన రోగుల నుండి రూ.400 నుంచి 600 వరకు ఓపీ ఫీజు వసూళ్లు చేస్తున్నారు. ఇన్పేషంట్లకు ఒకరోజుకు రోగాన్ని బట్టి రూ.2000 నుంచి 5000 వరకు వసూళ్లు చేస్తున్నారు. కొన్ని హాస్పిటల్ లలో డాక్టర్లకు ఆపరేషన్లు చేసే అర్హతలేకున్నా రోగులకు ఆపరేషన్లు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బోధన్ పట్టణంలో క్లినిక్ లు, నర్సింగ్ హోమ్ లో, మల్టీస్పెషల్టి ఆసుపత్రులు 29, ల్యాబ్లు 15, ఫీజీయోథెరఫీలు 05, డెంటిస్టులు 11,ఆర్ఎంపీ, పీయంపీలు 150 వరకు ఉన్నట్లు వైద్యా ఆరోగ్యశాఖ గుర్తించారు.

## వైద్యులు, ల్యాబ్ నిర్వహకుల కుమ్మక్కు

నాణ్యమైన వైద్యం కోసం రోగులు ప్రైవేటు ఆసుపత్రికి వస్తే, రోగికి అవసరంలేని అన్ని రకాల టెస్టులు, స్కానింగ్లు, ఎక్స్ రే లు చేసి అధిక డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. వైద్యులు, ల్యాబ్ నిర్వాహకులు కుమ్మక్కై టెస్టుల పేరుతో నిలువుదోపిడిచేస్తున్నారు. జ్వరంతో బాధపడే రోగులు వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే రక్త పరీక్షల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆస్పత్రులకు అనుబంధంగా ల్యాబ్లు ఏర్పాటు చేసుకోవాలంటే ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాలి. చాలా ఆస్పత్రులు ఎటువంటి అనుమతులు లేకుండానే ల్యాబ్లు నిర్వహిస్తున్నారు. సాధారణ జ్వరం అయినప్పటికి రక్త పరీక్షలతోపాటు అవసరం లేకపోయినా ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న ల్యాబ్ లలో, స్కానింగ్, ఎక్రేస్, ఈసీజీ వంటివి చేయించుకోవాలని రాసిస్తున్నారు. పరీక్షల పేరుతో వేలల్లో ఫీజులు దండుకుంటున్నారు. వైరల్ జ్వరంతో వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి.. రక్తంలో ప్లేట్లెట్స్(రక్తకణాలు) పడిపోయాయని చెబుతున్నారు. జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రికి వెళితే.. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్వంటి జ్వరాలు ఎక్కువగా సోకుతున్నాయంటూ రోగులను భయభ్రాతంతులకు గురి చేసి, ఆయా వైద్య పరీక్షలు చేయించుకునేలా రోగులపై మానసికంగా ఒత్తిడి చేస్తున్నారన్నారు.

## కొన్ని ఆస్పత్రుల్లో కనిపించని ఫీజుల పట్టిక

ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్లలో ఏ యే పరీక్షకు ఎంత ఫీజు తీసుకోవాల్నో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాల పట్టికను అందరికి కనిపించేలా ఏర్పాటు చేయాలి. కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్లలో ఫీజు వివరాల పట్టికలు కనిపించడం లేదు. పైగా ఒక్కో రకం వైద్యానికి ఒక్కో ప్యాకేజీని నిర్ణయించి రోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు.

## మల్టీ స్పెషాలిటీ పేరుతో అధిక ఫీజుల వసూళ్లు

బోధన్ పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవల పేరుతో గ్రామీణుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు క్లినిక్లు నిర్వహిస్తున్న కొంతమంది వైద్యులతో, ల్యాబ్ల నిర్వాహకులతో కుమ్మక్కవుతున్నారు. అవసరం లేకపోయినా పలురకాల వైద్య పరీక్షలు చేయించి, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ల్యాబ్ఫీజుల్లో 20 నుంచి 40 శాతం వరకు ల్యాబ్ నిర్వాహకులు, సంబంధిత వైద్యులకు కమిషన్ రూపంలో పంపుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్ నిర్వాహకులు అడ్డగోలుగా రోగులను దోచుకుంటుంటే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

## తక్కువ ఓపి ఫిజులతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనరల్ హాస్పిటల్ ఏర్పాటు

బోధన్ లో ప్రైవేటు ఆసుపత్రులలో అధిక ఫీజుల ఒత్తిడిని అరికట్టెందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి సహకారంతో జనరల్ హాస్పిటల్ ఏర్పాటుకు ప్రారంబోత్సం చేశారు. ఈఆసుపత్రి ఏర్పాటుకు పనులు కొనసాగుతున్నాయి. కేవలం 100 ఫీజుతోనే ఓపీ పేషంట్ కు వైద్యునితో చూయించుకునే అవకాశం కల్పిస్తున్నారు. లయన్స్ క్లబ్ ఇప్పటికే కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసి లక్షల మందికి కంటి పరీక్షలు చేసిన ఘనత అందరికి తెలిసిందే. అలాగే నిరుపేదలకు అతితక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. జనరల్ ఆసుపత్రి ఏర్పాటుతో ఎంతోమంది నిరుపేదలకు వైద్యం అందుతుందని ఆశిస్తున్నారు.

## టెస్టుల పేరుతో దోచుకుంటున్నారు...

బోధన్ పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్లు టెస్టుల పేరుతో దోచుకుంటున్నారు. ఏదైనా వ్యాధితో హాస్పిటల్ కు వస్తే అన్ని రకాల టేస్టులు చేస్తున్నారు. టెస్టులకే ఐదువేల వరకు ఖర్చు అవుతుంది. డాక్టర్ ఫీజు మందులతో కలిపి మరో ఐదు వేలు అవుతున్నాయి. వ్యాధి తగ్గకపోతే మళ్ళీ హాస్పిటల్ చుట్టూ తిరగవలసి వస్తుంది. ఒక్కొక్క హాస్పిటల్ ఒక్కో రకమైన ఫీజులు వసూలు చేస్తున్నారు. అధికారులు అధిక ఫీజుల వసూళ్లు పై చర్యలు తీసుకోవాలి.

అశోక్ గౌడ్, హున్సా



## నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్ కొనసాగుతున్నాయి....

బోధన్ పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి, జిల్లా స్థాయి అధికారుల పర్యవేషణ లేకపోవడంతో విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు.కొన్ని హాస్పిటల్ కు పర్మిషన్ లు లేకుండానే కొనసాగిస్తున్నారు. డాక్టర్లు ల్యాబ్ వారితో కుమ్మకై టెస్టులు చేసి కమిషన్ తీసుకుంటున్నారు హాస్పిటల్ కు ఉండవలసిన కనీసం సౌకర్యాలు కల్పించడం లేదు. అధిక ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలి.

రవి శంకర్ గౌడ్, శక్కర్ నగర్, బోధన్



## బోధన్‌లో ఘనంగా రంజాన్ పండుగా



అస్త్రం / బోధన్ :బోధన్ పట్టణంలో ముస్లీం సోదరులుగా ఘనంగా రంజాన్ పండుగా నిర్వహించారు. ముస్లీం సోదరులు కొత్తబట్టలు ధరించి ఈద్గాలు, మసీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆనంతరం ఒకరికి ఒక్కరు అలింగనం చేసుకొని పండుగా శుభకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే బోధన్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ , బీఆర్ఎస్ లీడర్లు ముస్లీంలకు పండుగా శుభకాంక్షలు తెలియజేశారు.

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సీపీ

నిజామాబాద్ సీపీ పి.సాయిచైతన్య సోమవారం బోధన్‌లోని ఈద్గా దగ్గరకు వచ్చి ముస్లీం ప్రార్థన చేసే ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలేకుండా చూడాలని స్థానిక పట్టణ ట్రాఫిక్ సీఐ రాథోడ్‌కు సూచించారు. సీపీ వెంటు ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకట నారాయణ ఉన్నారు.

# రైతులందరికి రుణామాఫీ వర్తింప చేయాలి




### మహాజన సభలో తీర్మాణం చేసిన రైతులు

అస్త్రం / బోధన్ : రైతులందరికి రుణామాఫీ వర్తింపచేయాలని సాలూర మహాజన సభలో రైతులు తీర్మాణం చేశారు. సోమవారం సాలూర మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో మహాజన సభ సొసైటీ చైర్మెన్ అల్లె జనార్థన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా సొసైటీ చైర్మెనె అల్లె జనార్థన్ మాట్లడుతూ సహకార సంఘాన్ని బలోపేతం చేయడానికి రైతులు అందిస్తున్నా సహకారాన్ని అయన అభినందించారు. అలాగే సహకార వ్యవస్థను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రుణమాఫీ సంఘంలోని సభ్యులు 619మంది సభ్యులు ఉండగా కేవలం 324మందికే మాఫీ వచ్చిందని తెలిపారు. మిగతవారికి త్వరగా మాఫీ వర్తింపచేయాలన్నారు. అలాగే వరి, సన్ ప్లవర్ కొనుగోలు కేంద్రాలుత్వరగా ఏర్పాటు చేయాలని రైతులు తీర్మాణం చేశారు. ఆనంతరం సంఘ కార్యదర్శి బి.బస్వంతరావు 202425 ఆర్థిక సంవత్సర నివేధికను, 202324 అడిట్ నివేధికను సభలో ప్రవేశపెట్టి, చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి. సందీప్ రెడ్డి, ముట్టెన్ గంగారం,బి. దేవేంధర్ పటేల్,శివకాంత్ పటేల్, సంగేపు భూమన్న, బచ్చుసాయిలు, గంటె హొట్లప్, మార్కెట్ కమిటి డైరెక్టర్ సంగేపు భూమన్న, శివాలయ కమిటీ అధ్యక్షుడు లోక లక్ష్మ ణ్, గ్రామ పెద్దలు, అల్లె రమేష్, కన్నె సాయి రెడ్డి, డిస్కో సాయిలు , బండే శివ రాజ్, గంటే వీరేష్, కన్నె లక్ష్మ ణ్ , బాగే శ్రీకాంత్, శివ పూజ శంకర్, రత్నేల్లి లింగయ్య , సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.




### బైక్ డీకొని గుర్తు తెలియన వ్యక్తి మృతి

అస్త్రం / బోధన్ :బైక్ డీ కొని గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పోందుతూ మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేంధర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారంగా ఈనెల 29న పెగడపల్లి నుంచి బోధన్ వైపు రోడ్డు వెంబడి నడుచుకుంటు వస్తున్నా గుర్తు తెలియని వ్యక్తికి బోధన్ మండలం బర్దిపూర్‌కు చెందిన గోనె సంజీవ్ బైక్‌తో డీ కొట్టినాడు. స్థానికులు అతనికి 108లో బోధన్ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్సపోందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. బర్దిపూర్ గ్రామానికి చెందిన కారోబార్ వీరేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### జీవితంపై విరక్తిచెంది వ్యక్తి ఆత్మహత్య

అస్త్రం / బోధన్ : సాలూర మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నగేష్ (38) జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేంధర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారంగా సాలూర మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నగేష్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై అప్పులు పెరిగిపోయినట్లు తెలిపారు. భర్య జ్యోతితో తరుచుగా గొడవపడే వాడని తెలిపారు. దీంతో భర్య కుమ్మరి జ్యోతి వారం రోజుల క్రితమే తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. కుమ్మరి నగేష్ సోమవారం ఇంట్లోనే దులానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. భర్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### తాగుడికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

అస్త్రం / బోధన్:బోధన్ మండలం ఊట్‌పల్లికి చెందిన జడల రఘుపతి నరేష్ (45) తాగుడికి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మచ్చేంధర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారంగా ఊట్‌పల్లికి చెందిన జడల రఘుపతి నరేష్ గతంలో తండ్రికి హత్యచేసి జైలు శిక్ష అనుభవించి వచ్చినాడు. తాగుడికి బానిసై దొంగతనాలు చేసేవాడు. అలాగే భర్యతో తరుచుగా గొడవపడడంతో భర్య అనిత రెండు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరు లేకపోవడంతో దులానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. భర్య జడల రఘుపతి అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అత్యాచారం ఆరోపణలు..

### మోనాలిసా డైరెక్టర్ సనోజ్ మిశ్రా అరెస్ట్

ప్రయాగ్రాజ్లో జరిగిన మహాకుంభమేళా ద్వారా ఫేమస్ అయిన పూసలమ్ముకునే అమ్మాయి మోనాలిసా కు సినిమా ఆఫర్ ఇచ్చిన దర్శకుడు సనోజ్ మిశ్రా అరెస్ట్ అయ్యారు. తనను లైంగికంగా వేధించాడని, వీడియోలు తీసి బెదిరించాడంటూ ఓ యువతి ఫిర్యాదు మేరకు డైరెక్టర్పై కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. యూపీ ఝాన్సీ నగరానికి చెందిన ఓ యువతి సనోజ్ మిశ్రాపై సంచలన ఆరోపణలు చేసింది. తనకు సినిమాలో నటించే అవకాశం ఇస్తానని నమ్మించి తప్పుడు హామీలతో ప్రలోభపెట్టి పదేపదే అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. 2020లో డైరెక్టర్తో ఇన్స్టా, టిక్టాక్ ద్వారా తనకు పరిచయం ఏర్పడినట్లు తెలిపింది. ఆ తర్వాత ఇద్దరం తరచుగా మాట్లాడుకునే వాళ్లమని.. అలా జూన్ 17, 2021లో తాను ఝాన్సీ రైల్వే స్టేషన్లో ఉన్నానని మిశ్రా తనకు ఫోన్ చేసినట్లు చెప్పింది. అయితే, ఆయన్ని కలిసేందుకు తాను నిరాకరించడంతో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడని ఆరోపించింది. అతడి బెదిరింపులకు భయపడిపోయిన తాను తర్వాతి రోజు కలిసేందుకు ఒప్పుకున్నట్లు చెప్పింది. జూన్ 18, 2021న తనని ఓ రిసార్ట్కు తీసుకెళ్లి, అక్కడ మత్తుమందు ఇచ్చి తనపై దాడి చేసినట్లు ఆరోపించింది. ఆ సమయంలో వీడియోలు కూడా రికార్డ్ చేసినట్లు చెప్పింది. ఆ వీడియోలతో తనను బెదిరించి అనేకసార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సనోజ్ మిశ్రాను ఢిల్లీలో అరెస్ట్ చేసినట్లు జాతీయ మీడియా పేర్కొంది.

తొలి చిత్రానికి సంతకం చేసిన మోనాలిసా

ఉత్తర్ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహా కుంభమేళాలో మోనాలిసా అనే అమ్మాయి వైరల్ అయిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్ ఇండోర్లోని ఓ చిన్న పల్లెటూరు నుంచి పూసలు అమ్ముకోవడానికి మహాకుంభమేళాకు వచ్చింది మోనాలిసా. అయితే తన వ్యాపారం బాగా జరుగుతుందనుకుంటే ఒక నెటిజన్ ఆమె ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. దీంతో రాత్రికి రాత్రే వైరల్గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. దీంతో కుంభమేళాకి వెళ్లిన వారు ఆమెతో ఫొటో దిగడానికి ఆసక్తిచూపించడం.. ఫొటోల పేరుతో ఆమెను ఎక్కడపడితే అక్కడ తాకడం వివాదానికి దారి తీసింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది.మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె ఫొటోలు చూసి హీరోయిన్గా అవకాశం ఇస్తానని ప్రకటించాడు. మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న 'ది డైరీ ఆఫ్ మణిపూర్' మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ ట్రెయినింగ్ కూడా తీసుకుంటోంది. ఇక మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను సనోజ్ మిశ్రానే దగ్గరుండి చూసుకుంటున్నాడు.దీంతో సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, ఆమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పు దారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను ఆమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు.



# నా కొడుకుని బలి పశువుని చేయొద్దు అంటూ స్టార్ హీరో తల్లి ఆవేదన..

ప్రస్తుతం మలయాళ సినిమాలు అన్ని భాషలలో సత్తా చాటుతున్న విషయం తెలిసిందే. మలయాళ సినిమాలు ఓటీటీలో తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నాయి. అయితే ఈ సినిమాలని పలు వివాదాలు కూడా చుట్టు ముడుతున్నాయి. అయితే మోహన్లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ డైరెక్షన్లో తెరకెక్కిన 'ఎల్2: ఎంపురాన్' మూవీపై వివాదాలు చుట్టుముడుతున్నాయి. మార్చి 27న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా రెండ్రోజుల్లోనే రూ.100కోట్ల కలెక్ట్ చేసి మరోసారి మలయాళ మూవీ క్రేజ్ ఏంటో నిరూపించింది. అయితే ఈ చిత్రంలో హిందువులను కించపరిచేలా సన్నివేశాలు ఉన్నాయంటూ ఆర్ఎస్ఎస్ సహా పలువురు విమర్శిస్తున్నారు.దీనిపై ఇప్పటికే హీరో మోహన్లాల్ క్షమాపణలు చెప్పారు. తాజాగా దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తల్లి, నటి మల్లిక ఈ వివాదంపై స్పందించారు. తన కుమారుడు ఎవరినీ మోసం చేయలేదని.. కావాలనే అతడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారంటూ మల్లిక మండిపడ్డారు.తెర వెనక ఏం జరిగిందో నాకు తెలుసు. నా బిడ్డని అన్యాయంగా నిందిస్తున్నారు. మోహన్లాల్, చిత్ర నిర్మాతలు ఎవరూ తమను పృథ్వీరాజ్ మోసం చేశాడని చెప్పలేదు. ఇప్పుడు ఆయనకు, నిర్మాతలకు తెలియకుండా కొందరు నా కుమారుడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారు అని రాసుకొచ్చారు. మోహన్లాల్కు తెలియకుండా ఇందులో కొన్ని సన్నివేశాలు జోడించారంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదు. ఆయన కూడా సినిమాను చూశారు. నా కుమారుడు ఎప్పుడూ ఎవరి వ్యక్తిగత నమ్మకాలను వ్యతిరేకించలేదు.' అని మల్లిక ప్రశ్నించారు.పృథ్వీరాజ్ మోసం చేశాడని మోహన్లాల్ గానీ, చిత్ర నిర్మాతలు గానీ ఎవరూ చెప్పనప్పుడు బయటికి వారికి ఏం సంబంధం. మోహన్లాల్ నాకు ఎప్పటినుంచో తెలుసు.

నాకు తమ్ముడులాంటి వారు. ఎన్నో సందర్భాల్లో పృథ్వీరాజ్ని ప్రోత్సహించాడు. ఇప్పుడు మోహన్లాల్కు, నిర్మాతలకు తెలియకుండా నా కొడుకును బలిపశువును చేయాలని కొందరు చూస్తున్నారు' అన్నారు మల్లిక. ఇక మోహన్ లాల్ కూడా ఈ వివాదంపై స్పందిస్తూ క్షమాపణలు తెలియజేశారు. 'ఎంపురాన్' చిత్రంలోని కొన్ని రాజకీయ, సామాజిక ఇతివృత్తాలు చాలా మందికి తీవ్ర బాధను కలిగించాయని నేను తెలిసింది.

నా సినిమాల్లో ఏ రాజకీయ ఉద్యమం, భావజాలం లేదా మతపరమైన సమూహం పట్ల ద్వేషం ఉండకుండా చూసుకోవడం ఒక నటుడిగా నా కర్తవ్యం. అలాంటి అంశాలను సినిమా నుండి ఖచ్చితంగా తొలగించాలని మేము కలిసి నిర్ణయించుకున్నాము. మీ ప్రేమ, నమ్మకమే నా బలం అని మోహన్ లాల్ రాసుకొచ్చారు.



# ఈ ఆటకు అంతం లేదా?



సమాజాన్ని పట్టి పీడిస్తున్న బెట్టింగ్ యాప్ల వ్యసనం గురించి విశ్లేషిస్తూ.. దాని పర్యవసానాన్ని వివరిస్తూ.. ఈ సమస్యకు పరిష్కారాన్ని కూడా చూపుతూ దర్శక, నిర్మాత అల్లాణి శ్రీధర్ తెరకెక్కించనున్న సినిమా 'బెట్టింగ్'. 'ఈ ఆటకు అంతం లేదా' అనేది ఉపశీర్షిక. తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. అగ్ర నిర్మాత సి.కల్యాణ్ సమర్పకుడు. ఉగాది పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా సినిమా మొదలైంది. భావోద్వేగాలతో కూడిన కుటుంబ కథగా, ఆత్మ విమర్శను కలిగించే ప్రేమకథగా, సమాజానికి ఆయుధంగా నిలిచే సందేశాత్మక కథగా ఈ సినిమా రూపొందిస్తున్నామని అల్లాణి శ్రీధర్ తెలిపారు. ఒకే షెడ్యూల్లో సినిమాను పూర్తి చేసి త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాత చెప్పారు.